| Published Date: | Saturday 8th September, 2018 | Publication: | Eenadu (Telugu) [Hyderabad] |
|---|---|---|---|
| Journalist: | Bureau | Page No: | 15 |
| MAV/CCM: | 17,427/27.23 | Circulation: | 422,010 |

# సంప్రదాయ కళల ఔన్నత్యం తెలుసుకోవాలి



పుస్తకాన్ని ఆవిష్కరించిన కేవీ రమణాచారి తదితరులు

మాదాపూర్, న్యూస్‌టుడే: పురాతనమైన భారతీయ సంప్రదాయ కళల ఔన్నత్యాన్ని నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరముందని విశ్రాంత ఐఏఎస్ అధికారి కె.వి.రమణాచారి అన్నారు. నగరానికి చెందిన రచయిత్రి, ఫొటోగ్రాఫర్ ఇందుచింత రచించిన 'తెయ్యం-మెర్జింగ్ విత్ డివైన్' అనే పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం మాదాపూర్‌లోని ఫినిక్స్ ఏరినా పార్క్‌లో ఏర్పాటుచేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన రమణాచారి పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఉత్తర కేరళలో ప్రారంభమైన ఒక ప్రసిద్ధ కర్మకళారూపం తెయ్యం అన్నారు. కేరళ రాష్ట్ర సంస్కృతి సంప్రదయాలను ప్రతిబింబించే ఈ నృత్యం గొప్పతనం ఈ తరానికి తెలియజేసేలా పుస్తకాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. పుస్తక రచయిత్రి ఇందుచింత మాట్లాడుతూ కేరళ ప్రజలు తెయ్యంను ఆరాధ్యదైవంగా భావిస్తారని, అలాంటి విశిష్టమైన కళారూపంపై ప్రజల్లో అవగాహన కలిగించాలనే ఉద్దేశంతో ఈ పుస్తకాన్ని రచించినట్లు వివరించారు. అంతకముందు కేరళ నుంచి వచ్చిన నృత్యకళాకారుడు సంతోష్ పానిక్కర్ బృందం నృత్య ప్రదర్శనతో అందరికీ కనువిందు చేశారు. సూర్యస్టేజ్ అండ్ ఫిల్మ్ సొసైటీ వ్యవస్థాపకులు సూర్యకృష్ణమూర్తి, ఇఫ్లూ ప్రొఫెసర్ సాచిమహదేవన్, కథక్ క్షేత్ర డైరెక్టర్ అంజుబాబు తదితరులు పాల్గొన్నారు.



కేరళ కళాకారుడి నృత్యం